

**3**

ప్రాగునీటి సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించిన

## జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్




# ప్రజాజ్యోతి

ఖమ్మం

బుధవారం 20-3-2024 పేజీలు : 6




# వామ్మో ఇన్ని రోజులా

ఖమ్మం, మార్చి 18:
ఎన్నికల్లో ఓడిన వారు.. అక్కడే ఏడిస్తే.. గెలిచిన వారు ఇంటికెళ్లి ఏడ్చిన చందాన.. రేపటి పార్లమెంట్ ఎన్నికల ఖర్చులు ఊహించుకోవడానికే అభ్యర్థులను కలవరపెడుతున్నాయి. 2019 పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే 2024 ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటన నుంచి పోలింగ్ నాటికి తేడా రెండింతలు పెరిగింది. దీంతో అభ్యర్థుల గుండెలు లబ్బు.. డబ్బు.. అని కాకుండా డబ్బు..డబ్బు అంటూ కొట్టుకుంటున్నాయి. 2019 మార్చి 10న లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ వెలువడితే 18 మార్చికి నోటిఫికేషన్ విడుదలైంది. ఏప్రిల్ 11న ఎన్నికలు జరిగాయి. అంటే షెడ్యూల్ నుంచి ఎన్నికల నాటికి 30 రోజులే వ్యవధి కావడంతో ఎన్నికల ఖర్చులు కొంత వరకు అభ్యర్థులకు కలిసి వచ్చినట్లే అయింది. ఈ సారి 2024 ఎన్నికల కోసం మార్చి 16న షెడ్యూల్ వెలువడగా, ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల అవుతుంది. మే 13న ఎన్నికలు జరగనున్నాయి. అంటే ఈ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల నుంచి మొదలుకుని ఎన్నికల నాటికి 57 రోజుల వ్యవధి అన్నమాట. అంటే గత ఎన్నికలతో పోలిస్తే రెండింతలు పెరిగిన కాలవ్యవధి కనుగుణంగా ఎన్నికల ఆర్థికభారం కూడా పెరుగుతుందని చెప్పడం నిర్వివాదాంశం..!



- అప్పుడు పార్లమెంట్ ఎన్నికలకు 30, ఇప్పుడు 57 రోజులు
- ముందే మూడు పార్టీల అభ్యర్థుల ప్రకటన
- జంప్ జిలానీల ఝలక్‌లతో నేతల జేబులకు చిల్లులు
- క్షేత్రస్థాయి క్యాడర్‌ను కాపాడుకోవడంపై మల్లగుల్లాలు

## లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై సమీక్షను నిర్వహించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్



4 లో..

## అక్రమంగా తరలిస్తున్న మూడూ ఇసుక ట్రాక్టర్‌లు సీజ్

తనిఖీల్లో పాల్గొన్న గిర్దావర్ రమాదేవి

2 లో..



# అక్రమంగా తరలిస్తున్న మూడూ ఇసుక ట్రాక్టర్‌లు సీజ్

## తనిఖీల్లో పాల్గొన్న గిర్దావర్ రమాదేవి



**బోనకల్,మార్చి19, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని కలకోట ఇసుక రేవు నుంచి ప్రతిరోజూ ట్రాక్టర్ల ద్వారా ఎటువంటి అనుమతులు లేకుండా ఒక్కో ట్రాక్టర్ ఒక కూపన్ పై పలు మార్లు ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు.రాయన్నపేట గ్రామానికీ చెందిన ఓ వ్యక్తి ఇసుకను అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు మంగళవారం గిర్దవర్ రమాదేవి తమ సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా కూపన్లు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లను స్వాధీనం చేసుకుని తహసిల్దార్ కార్యాలయానికి తరలించడం జరిగింది.

**అక్రమార్కులకు అండగా తహసిల్దార్ కార్యాలయం?:**
ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న వారికి తాసిల్దార్ కార్యాలయంలో కొంతమంది సిబ్బంది అండదండలు పుష్కలంగా ఉన్నట్లు మండలంలో జోరుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక్కో కూపన్ కు 500 రూపాయలు చొప్పున తీసుకుంటూ అక్రమ ఇసుక రవాణాకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నట్లు మండలంలో జోరుగా చర్చ నడుస్తుంది. ఇంత జరుగుతున్నా తాసిల్దార్ మాత్రం ఆ అధికారి యొక్క వ్యవహార శైలిపై అంటి ముట్టినట్లుగా వివరించడం వెనుక ఆంతర్యం ఏమై ఉంటుందో అని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**తాహసిల్దార్ వివరణ**
అనుమతుల లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసిన విషయంపై తహశీల్దర్ అనిశెట్టి పున్నం చందర్ నీవివరణకోరగా స్వాధీనం చేసుకున్న మూడు ట్రాక్టర్లో రెండిటికీ పదివేలు,ఒకదానికి ఐదు వేల రూపాయలను జరిమాన విధించినట్లు ఆయన పేర్కొన్నారు.అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,వాహనాలకు ఇన్సూరెన్స్,డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై పోలీసు అధికారులతో సమీక్షించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విజయవంతమైన ఈయు మహాసభలు

## - 21 తీర్మానాలను ఆమోదించిన మహాసభ - వివరాలను వెల్లడించిన ఆహ్వాన సంఘ నాయకులు

**ఖమ్మం మార్చి 19 ప్రజాజ్యోతి**
ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ మహాసభలు ఈనెల 16, 17 తేదీలలో ఖమ్మంలో అత్యంత విజయవంతంగా జరిగాయని ఆహ్వాన సంఘ కోశాధికారి, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, ఖమ్మం రీజియన్ కార్యదర్శి పి. రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 97 డిపోలు ఉండగా 95 డిపోల నుంచి రాష్ట్ర మహాసభకు ప్రాతినిథ్యం లభించిందని వారు తెలిపారు. మంగళవారం జరిగిన ఆహ్వాన సంఘ సమావేశం మహాసభల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా అప్పారావు, రమేష్ లు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆర్టిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగిన చర్చల్లో 80 మంది పాల్గొన్నారని చర్చల అనంతరం పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింట్మెంట్ డేట్ ప్రకటించాలని తీర్మానించడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ప్రయాణికుల సంఖ్య పెరగడంతో అందుకు అనుగుణంగా సిబ్బందిని, బస్సుల సంఖ్యను పెంచాలని, అన్ని విభాగాలకు సంబంధించి రిక్రూట్ మెంట్ చేయాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. కొత్త బస్సులతో పాటు సిబ్బంది నియమాకం త్వరితగతిన జరపాలని లేకుంటే పెరిగిన ప్రయాణికుల సంఖ్య కారణంగా ఆర్టీసి కండక్టర్లు, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మానసిక, శారీరక ఇబ్బందులతో అనారోగ్యం పాలవుతున్నారని ప్రభుత్వం సత్వరం దీనిపై చర్యలు తీసుకోవాలని తీర్మానించినట్లు అప్పారావు, రమేష్ లు తెలిపారు. ఫిట్మెంట్ విషయంలో, హెచ్ఎస్ఏ విషయంలో పునః పరిశీలన చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ఎంప్లాయిస్ యూనియన్ పక్షాన వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని స్పందించని పక్షంలో



ఆందోళన తప్పదన్నారు. అన్నింటికి మించి ఆర్టిసి కార్మికులు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన అసోసియేషన్ల ద్వారా సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పించాలని మహాసభ తీర్మానించినట్లు తెలిపారు.

**హెచ్ఆర్ఏ ప్రకటనకు ఈయు ఖండన :**
రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి కార్మికుల హెచ్ఆర్ఏ విషయంలో తప్పుదారి పట్టిస్తుందని అప్పారావు, రమేష్ లు ఆరోపించారు. జీవో నెం.53 ప్రకారం హెచ్ఎస్ఏను సవరించినట్లు ప్రభుత్వం చెబుతుందని కానీ 53 జీవో ప్రతిపాదన నాడు ఫిట్మెంట్ వ్యవహారం చర్చకు రాలేదన్నారు. 2017 వేతన సవరణ జరిగినపుడు హెచ్ఎస్ఏ విషయంలో పెరిగిన వేతనాల ప్రకారం నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం, యాజమాన్యం కలిసి కార్మికులను తప్పుదారి పట్టిస్తున్నాయని వారు తెలిపారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఖమ్మం డిపో కార్యదర్శి బుచ్చిబాబు, పలువురు ఆహ్వాన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కుమారుని అభినందించిన తండ్రి రాయల

**ముదిగొండ మార్చి 19 (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా మండల పరిధిలో వెంకటాపురం గ్రామానికి చెందిన టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియామకం చేసింది.రాయల నాగేశ్వరరావు వెంకటాపురంలో తన తండ్రి రాయల వెంకటేశ్వర్లు నివాసంలో



మంగళవారం కలిశారు. ఈసందర్భంగా కుమారుడు రాయల నాగేశ్వరరావును తండ్రి రాయల వెంకటేశ్వర్లు అభినందించి ఆశీర్వదించారు.అనంతరం తండ్రి రాయల వెంకటేశ్వర్లును కుమారుడు రాయల నాగేశ్వరరావు శాలువాతో సన్మానించి ఆశీర్వాదం పొందారు.కాగా రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ గా నియామకమైన రాయల నాగేశ్వరరావును మండలంలో పలువురు నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక కళాకారులకు ప్రోత్సాహ

# అవకాశాలు ఇవ్వండి

## యువ రచయిత దర్శకుడు ఏ ఆర్ సమీర్



**మధిర మార్చి 19 ప్రజాజ్యోతి**
సినీ కళా రంగంలో రాణించేందుకు ప్రయత్నిస్తున్న స్థానిక కళాకారులకు ప్రోత్సాహక అవకాశాలను ఇచ్చేందుకు మధిర పరిసర ప్రాంత ప్రజా ప్రతినిధులు వ్యాపారులు సినీ కళా రంగాల్లో ఉన్నవారు ముందుకు రావాలని ప్రముఖ రచయిత యువ దర్శకుడు ఏఆర్ సమీర్ కోరారు ఇటీవల మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ నందు ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమం మూడో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దొర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కేలు ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి ప్రముఖులకు కళాకారులకు అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఇటీవల కాలంలో ఎన్నో సందేశాత్మక చిత్రాలను నిర్మించి సినీ రంగంలో రాణించేందుకు ప్రయత్నిస్తున్న కాజీ పురం గ్రామానికి చెందిన ఏ ఆర్ సమీర్ కు ఉత్తమ రచయిత మరియు దర్శకుడు అవార్డును భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి దంపతులు మరియు పలువురు ప్రముఖుల చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏఆర్ సమీర్ మాట్లాడుతూ తనకు అవార్డు అందజేసిన ఆర్కే ఫౌండేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామకృష్ణ జ్యోతి లకు కృతజ్ఞతలు తెలియజేసి మధిర ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిత్యం నిర్వహిస్తున్నందుకు వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు వారు భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు మధుర ప్రాంత వాసులకు అందించాలని కోరారు అలాగే సినీ రంగంలో రాణించేందుకు ఎన్నో ఆర్థిక శారీరక కష్టనష్టాలు అనుభవించి పట్టుదలతో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న కళాకారులను మధిర ప్రాంత వాసులు గుర్తించి అవకాశాలు అందించే ప్రయత్నాలు చేసి ఆదరించాలని కోరారు తమ యూట్యూబ్ ఛానల్ ను ప్రేక్షకులు ఆదరించి తగు సూచనలు సలహాలతో పాటు ఆశీస్సులు అవకాశాలు అందించాలని భవిష్యత్తులో ప్రజల ఆశీస్సులు ఆదరాభిమానాలతో మరిన్ని మంచి చిత్రాలను నిర్మించి అందించడంతోపాటు నూతన కళాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి ఆజాద్ యూత్ ఫౌండేషన్ మల్లికార్జున్ 21వ వార్డు కౌన్సిలర్ మాజీ ఎంపీపీ ఎర్రగుంట లక్ష్మీ రమేష్ మార్తా హోమ్ డైరెక్టర్ శ్యామ్ సన్ రిపోర్టర్ పవన్ కళ్యాణ్ తదితర నటీనటులు టెక్నీషియన్స్ పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో ముమ్మరంగా తనిఖీలు

**ఖమ్మం మార్చి 19 ప్రజాజ్యోతి**




లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలో మంగళవారం తనిఖీలలో భాగంగా పలుచోట్ల అక్రమ మద్యం నిల్వలను గుర్తించి అధికారులు సీజ్ చేసినారు. ఈ సందర్భంగా అధికారులు ఖమ్మం నగరపాలక సంస్థ రామన్నపేట వద్ద రూ. 19,628 ల విలువైన, దానవాయిగూడెం వద్ద రూ. 18,469 ల విలువైన, గోపాలపురం వద్ద రూ. 4,681 ల విలువైన అక్రమ మద్యాన్ని గుర్తించి సీజ్ చేసినారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్

**జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు**



కల్లూరు మార్చి 19(ప్రజా జ్యోతి): కల్లూరు ఎమ్మెల్యేలో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనలో చంద్రుపట్ల ఎస్సీ కాలనీకి చెందిన కోటమర్తి కాళీ బాబు(20) కుటుంబాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్,జిల్లా నాయకులు పసుమర్తి చంద్రరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబాన్ని ఓదార్చారు. అదేవిధంగా శ్రీరాంపురం గ్రామం లో ఇటీవల చనిపోయిన మారబోయిన గోపి, ఎంఎస్పీలో కీసర చెన్నారెడ్డి కుమారుడు కీసర సతీష్ రెడ్డి కుటుంబాన్ని, కల్లూరు గ్రామానికి చెందిన నీలం సుమంత్ నాయుడు మరణించగా వారి కుటుంబాన్ని,గోపాలకుంట కాలనీ ముంజల నాగరాజు ఇటీవల అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఉండగా వారి కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘానికి పాలకవర్గం ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకోవాలి

**పలువురు మంత్రులకు వినతిపత్రం అందజేసిన సంఘ నాయకులు**

**బోనకల్,మార్చి19,(ప్రజాజ్యోతి:**



ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం 16 కుల సంఘాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘ కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రి.నెంబర్ 329/2021 రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మాండ్లు చారి ఆధ్వర్యంలో మంగళవారం సంఘ నాయకులు హైదరాబాదులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు వినతి పత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వడ్ల హన్మాండ్లు మాట్లాడుతూ 2009 సంవత్సరంలోనే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పొరేషన్ కు జి.ఓ ఇవ్వడం జరిగిందని,కానీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకపోవటం వలన విశ్వబ్రాహ్మణులకు ఎలాంటి లాభం చేకూరలేదని, నేడు ప్రభుత్వం ఏర్పాటుచేసిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేసి విశ్వబ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణలో సుమారు 30 లక్షల మంది విశ్వబ్రాహ్మణులు ఉన్నారని అందులో సగం మంది చేతివృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారని, నేడు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో చేతి వృత్తులు చేసేవారికి సరైన జీవనోపాధి దొరక్క పూట గడవడం కూడా కష్టంగా మారిందని అలాంటి చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణ చారి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అంబారుపేట భార్గవి, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ రమాదేవి,ఖమ్మం జిల్లా పురోహితులు,జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెకంటి సైదాచారి, జిల్లా మహిళ అధ్యక్షురాలు అబ్బరవుడి నాగమణి,రాష్ట్ర జనరల్ సెక్రటరీ భారతి,జ్యోతి,ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, జిల్లా ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసచారి,బోనకల్ మండల అధ్యక్షులు రావుట్ల వెంకటాచారి,ప్రధాన కార్యదర్శి తాటికొండ విష్ణు చారి,బోనకల్ మండల నాయకులు బంగారు అప్పలాచారి,చిట్టినోజు సతీష్ చారి,రావుట్ల లక్ష్మణాచారి,చింతకాని మండల అధ్యక్షులు గంటల వెంకటాచారి,కార్యదర్శి తోగోటి కోట చారి,చింతకాని అధ్యక్షుడు గంటల అంజా చారి,ముత్యాల కృష్ణమాచారి,పాల్గొన్నారు.

# జావేద్‌కు సముచిత స్థానం కల్పించాలి

**డిసిసి అధ్యక్షులకు విద్యార్థి యువజన నాయకులు వినతి**

**ఖమ్మం మార్చి 19 ప్రజాజ్యోతి :**



గత వారంలో ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా జిల్లాలో పార్టీ ని అగ్రస్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మహమ్మద్ జావేద్ కు చోటు దక్కకపోవడం బాధాకరమని విద్యార్థి యువజన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ గొంతుకగా జావేద్ తనదైన శైలిలో అధికార పార్టీ పై విమర్శలు, ఆరోపణలు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే, అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తించారని, కేసులు బెదిరింపులు లను సైతం లెక్క చేయకుండా ప్రజా సమస్యలపై వెనక్కు తగ్గకుండా బలమైన కాంగ్రెస్ గొంతును వినిపించారని గుర్తు చేశారు. అలాంటి నికార్సైన నాయకులను పార్టీ గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జిల్లాలో ప్రతిపక్ష నాయకులపై బీఆర్ఎస్ చేసిన కుట్రలను సైతం ఎలా ఎదుర్కున్నారో జిల్లా అధ్యక్షునిగా మీకు తెలియంది కాదని అలాంటి కష్టాన్ని సైతం పంటి బిగువున పెట్టుకొని పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కష్టాలు పడ్డారని తీరా పార్టీ అధికారంలోకి వచ్చాక కష్టాన్ని గుర్తించక పోవడం శోచనీయమని అన్నారు. అసెంబ్లీ సీటు ఇస్తారేమో అని ఆశించిన తనకి మున్ముందు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆశపెట్టి నామినేటెడ్ పదవుల్లోనూ ఆయన సేవలు గుర్తించకపోవడం దారుణమని అన్నారు. పార్టీలో ఎప్పటి నుండో పని చేస్తూ పార్టీకే కట్టుబడి ఉన్న నాయకులను గుర్తించి వారికి సరైన స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.లేదంటే కాంగ్రెస్ యువజన విద్యార్థి నాయకుల తరపున తదుపరి కార్యాచరణకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.

## త్రాగునీటి సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మార్చి 19 ప్రజాజ్యోతి**



జిల్లాలో త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడివో, పీఆర్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్లతో త్రాగునీటి సరఫరా పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జలాశయాల్లో నీటి లభ్యత తగ్గుతున్నందున రాబోయే రోజుల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో పట్టణ ప్రాంత పరిధిలో 804 బోర్లు, 151 పంప్ లు పనిచేస్తున్నట్లు, గ్రామీణ ప్రాంత పరిధిలో 1627 బోర్లు, 7199 పంప్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముందు ముందు ఏ ఏ ప్రాంతాల్లో ఎంత మేర నీటి లభ్యత ఉంటుందో, ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ చేయాలన్నారు. బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ లు చేయాలని, ప్రయివేటు బావులు, నీటి వనరులు లీజుకు తీసుకోనుట చేయాలని అన్నారు. నీటి వనరులు ఉన్న గ్రామాల్లో సరిపోను ఉన్నది లేనిది చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా విషయమై మంజూరు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. బోర్ వెల్ ఆపరేటర్లు అనుమతి లేకుండా ప్రయివేటు బోర్లు వేస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. క్రొత్త బోర్ల మంజూరు విషయమై నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు. త్రాగునీటి ఎద్దడి కల్గకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివ కుమార్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, సిపిఓ శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం లేక ఆకలితో అలమటించిన హైస్కూల్ విద్యార్థులు

**తిరుమలాయపాలెం, మార్చి 19, ప్రజాజ్యోతి :**



హైస్కూల్స్‌లో మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు వండవద్దని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలను విరమించుకోవాలి ఆకలితో అలమటించిన విద్యార్థులు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో హై స్కూల్ విద్యార్థులకు స్కూలు గ్రౌండ్లో వంట చెయ్యొద్దని మధ్యాహ్న భోజన కార్మికులను టెన్త్ క్లాస్ ఇన్విజిలేటర్ అడ్డుకోవడం వల్ల సాయంత్రం మూడు వరకు కూడా విద్యార్థులు భోజనం చేయకపోవడం వల్ల విద్యార్థులు ఆకలితో అలమటించారు టెన్త్ క్లాస్ ఎగ్జామ్ రాసిన విద్యార్థులు భోజనం లేక ఇబ్బందులు పడ్డారు ఈ యొక్క విషయంపై ఎస్ఎఫ్ఐ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ఎంఈఓ లతో సంప్రదించి విషయంపై నిలదీయగా మధ్యాహ్నం భోజనాన్ని స్కూల్ గ్రౌండ్ లో వండొద్దని కమిషనర్ చెప్పటం వల్ల వండలేదని వేరే స్కూల్ దగ్గర వండించి తీసుకురావాలని చెప్పారని వారు సమాధానం ఇచ్చారు ఆవిధంగానైనా వేరే చోట వడ్డించి తేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడ్డారు దీనికి కారణమైన వారిపై చర్య తీసుకొని విద్యార్థులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు ఉన్నత అధికారులు మాట్లాడుతూ ఇంకోసారి అలా జరగకుండా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు మధ్యాహ్నం భోజనం వండేవారిని స్కూల్ గ్రౌండ్ కి వెళ్ళనీయకపోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని కమిషనర్ యొక్క జీవో వెంటనే ఉపసంహరించుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు రమావత్ సాయి కృష్ణ, బొజ్జ నరేందర్, కొమ్ము నాగేశ్వరరావు, వల్లపు కోటయ్య పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై సమీక్షను నిర్వహించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్





**ఖమ్మం ప్రతినిధి మార్చి 19 ప్రజాజ్యోతి**
ఎన్నికల నిర్వహణలో ఏ దశలోనూ లోపాలు లేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, ఏఆర్ఓ, డిఎస్పీ, ఏసీపీ, నోడల్ అధికారులతో లోకసభ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు చాలా కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న తప్పిదానికి తావివ్వకుండా వంద శాతం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శనివారం ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరక ఏప్రిల్ 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26న స్క్రూటిని, ఏప్రిల్ 29 వరకు అభ్యర్థుల ఉపసంహరణ ఉండగా, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని ఆయన అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి బృందాలను పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు వాహనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిఘా బృందాలు తమకు కేటాయించిన ప్రదేశాల్లో విధుల నిర్వహణ చేయాలన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా కేటాయించిన బృందాలు ఏ ఏ ప్రదేశాల్లో ఏర్పాటు చేసింది అడిగి తెలుసుకున్నారు. ఏఆర్ఓ లు నిఘా బృందాల పర్యవేక్షణ చేయాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం లోపల సిసి కెమెరా ల ఏర్పాటు వందశాతం చేయాలని, పోలీసుల నివేదిక మేరకు పోలింగ్ కేంద్రాల వెలుపల సిసి కెమెరాల ఏర్పాటుచేయాలన్నారు. ఏఆర్ఓలు, పోలీస్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, మౌళిక సదుపాయాల పరంగా, భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి కార్యాచరణ చేయాలన్నారు. సువిధ సింగిల్ విండో ద్వారా అనుమతులు జారిచేయాలని, నిర్ణీత కాలవ్యవధిలోగా అనుమతులు జారీ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రవాణా కార్యాచరణ పకడ్బందీగా చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఆయా సెగ్మెంట్ల పరిధిలోను, రిషిప్షన్ కేంద్రం ఒకేచోట కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి, రిషిప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. ఎన్నికల పరిశీలకుల సందర్శన లోగా కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సి విజిల్ పై విస్తృత చేయాలన్నారు. యువతతో సమావేశాలు నిర్వహించి, సి-విజిల్ పై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఒక సెక్టార్ లో గరిష్టంగా 12 పోలింగ్ కేంద్రాలుండే విధంగా మరో 10 అదనపు సెక్టార్లు ఏర్పాటుచేశామన్నారు. ఒక పోలింగ్ కేంద్రం ఒకటి కంటే ఎక్కువ సెక్టార్లలో ఉండకుండా చూడాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యాంగులకు హెూం ఓటింగ్ నిమిత్తం ఫారం -12డి లను ఇంటింటికి అందజేయాల న్నారు.సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ నగదు, లిక్కర్, ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు, 24 గంటల నిఘా ఉంచినట్లు తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రజలతో మర్యాదగా మెదగాలన్నారు. అనుమానిత రవాణా పట్ల చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రచార సామాగ్రిపై ప్రచురణకర్త పేరు, వివరాలు లేకుంటే సీజ్ చేయాలన్నారు. సీజర్ కు 102 కూడా ఉపయోగించాలన్నారు. సీజర్ సమయంలో అన్ని నియమ నిబంధనలను పాటించాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు మార్గదర్శకాల మేరకు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపిఎస్ పి. మౌనిక, అదనపు డిసిపి ప్రసాద రావు, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం, కల్లూరు, కొత్తగూడెం ఆర్డీవోలు గణేష్, శ్రీనివాస్, మధు, డిసిఓ మురళీధర్ రావు, ఐటి అధికారి సాయి కుమార్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి కే. శ్రీరామ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాగమయి కృషితో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**కల్లూరు మార్చి 19(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని రఘునాథ గూడెం గ్రామపంచాయతీలో అంతర్గత రోడ్లను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరావు ల సహకారంతో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కృషితో 21 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగింది.మంగళవారం రఘునాథ గూడెం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.తొలుత చింతకుంట్ల ఈశ్వరా చారి ఇంటి వద్ద నుండి కొత్త రామాలయం వరకు ఐదు మీటర్ల పొడవు గల రోడ్డుకి మూడు లక్షల రూపాయలతో సిసి రోడ్డు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.అలాగే రఘునాథ బంజర్ నందు 18 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభిస్తున్నట్టు గ్రామ పెద్దలు తెలియజేశారు.ఈ నిధులను విజియస్ నుండి ఆరు లక్షలు ఎస్డిఎఫ్ నిధులనుండి 15 లక్షల రూపాయలు మంజూరైనట్లు వారు తెలిపారు.కాంగ్రెస్ అంటేనే ప్రజల పార్టీ కాబట్టి ఒకేసారి పెద్ద మొత్తం నిధులు మంజూరు చేసిందని గ్రామాన్ని గుర్తు పెట్టుకొని నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కి,మంత్రులకి గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కా రాణ, కర్నాటి రామకృష్ణారెడ్డి,వెంకట్ రెడ్డి, కుక్కా సాంబయ్య,పాశం నాగేశ్వరరావు,పడిగల రమేష్, బండి సూర్యనారాయణ,శీలం నర్సిరెడ్డి,వెంకటరెడ్డి,మాజీ వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, బండి నరసింహారావు, ముళ్ళపాటి కృష్ణయ్య,కుక్కా కృష్ణ,పోతురాజు రాము, ముళ్ళపాటి రాంబాబు,శ్రీను, లాలు తదితరులు పాల్గొన్నారు.

## కలవరిగిరి కొండకు పాదయాత్ర చేసిన క్రైస్తవులు



**కల్లూరు మార్చి 19(ప్రజాజ్యోతి):** కల్లూరులో కలవరి గిరి కొండకు పాదయాత్ర చేస్తున్న లిటిల్ ఫ్లవర్ చర్చి సంఘ క్రైస్తవులు.ఉపవాస దీక్షలో భాగంగా కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి సంఘ క్రైస్తవులు మంగళవారం చర్చి ఫాదర్ సురేష్ జోష్,ఫాదర్ ఆనంద్,ఫాదర్ విజయ్ ఆధ్వర్యంలో కల్లూరు నుండి పులయ్య బంజర,లోకవరం గ్రామాల మీదుగా కల్లూరు గుట్టలపై వెలసిన సిలువ మ్రాను వద్దకు పాదయాత్రగా వెళ్లి కొండపై ఉపవాస ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొని సంఘ క్రైస్తవులు అందరూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై వెలిసిన శిలువ మ్రాను వద్ద ప్రతి ఒక్కరు మోకరిల్లి ప్రార్థన నిర్వహించి కొవ్వొత్తులు వెలిగించి పూజలు చేశారు. భక్తులు వారి కుటుంబ సభ్యుల సమస్యలను ఆ శిలువ మ్రాను ముందు ఉంచి ప్రార్థన నిర్వహించారు.అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు క్రైస్తవులు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు భాగం ప్రభాకర్ రావు దామల రాజు జ్యోతి గోపిరెడ్డి ఏనుగు సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ రిఫరీగా వరికుటి మోహన్

**ఎర్రుపాలెం మార్చి 19 ప్రజాజ్యోతి**




ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న 45వ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ రెఫ్రిగా ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామ నివాసి అయిన వరికుటి మోహన్ జాతీయస్థాయిలో న్యాయ నిర్ణీతగా వ్యవహరించున్నాడు . ఇట్టి విషయాన్ని హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ తెలంగాణ స్టేట్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్యామల పవన్ కుమార్ మరియు తెలంగాణ రాష్ట్ర రిఫరీ బోర్డ్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి తెలియజేయడం జరిగింది . గత 20 సంవత్సరాలుగా పలుమార్లు జాతీయ స్థాయిలో రిఫరీగా మరియు జాతీయస్థాయి పోలీస్ క్రీడలలో న్యాయ నిర్ణయితగా వ్యవహరించి ఎన్నో ఉత్తమ అవార్డులు పొందినటువంటి వరికుటి మోహన్ ని ఖమ్మం జిల్లా సీనియర్ క్రీడాకారులు మరియు అసోసియేషన్ సంఘాలు మరియు పే బ్యాక్ సొసైటీ సభ్యులు జంగా లక్ష్మణరావు , కనకయ్య , జైపాల్ , శ్రీనివాసరావు , జర్నలిస్టు వేణుగోపాలరావు మరియు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## నిరుపయోగంగా ఉన్న ట్యాంకు

**సంవత్సరాలుగా పట్టించుకోని అధికారులు**



పెనుబల్లి, మార్చి 19 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని కొత్త లంకపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ కార్యక్రమంలో భాగంగా అడ్డుగా ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్ ను తొలగించారు. కానీ సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ట్యాంక్ పైపు లైను పనులు చేపట్లేదు. ప్రజలు నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాలాసార్లు ఆర్డబ్ల్యూఎస్, గ్రిడ్, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇదిగో చేస్తాం అదిగో చేస్తాం అని కబుర్లు చెప్పడమే తప్ప, కార్యాచరణ లేదని అన్నారు. ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్న అధికారులు నిమకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ఆరోపించారు. మంచినీరు లేక ప్రజల అవస్థలు పడుతున్నా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ సమస్య పై స్థానిక ఎమ్మెల్యే స్పందించి వెంటనే అధికారులు నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వడ్ల కొనుగోళ్లకు సిద్ధం!

(మొదటిపేజీ తరువాయి)



**జనగామ, మార్చి 19:** జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్లకు అధికారులు కసరత్తు పూర్తి చేశారు. జిల్లావ్యాప్తంగా వరి కోతల సమయం దగ్గరపడుతుండడంతో ధాన్యం సేకరణకు సంబంధించిన యాక్షన్‌ను సిద్ధం చేసుకున్నారు. గత యాసంగి సీజన్‌లో మాదిరిగానే ఈ సీజన్‌లోనూ జిల్లావ్యాప్తంగా 190 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ధాన్యం సేకరణ, రవాణా, బిల్లుల చెల్లింపు వంటి అంశాల్లో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో కత్తెర పంట కోతకు రాగా యాసంగి పంట మరో 15-20 రోజుల్లో కోతకు వచ్చే అవకాశం ఉంది. కొన్ని చోట్ల 15-20 రోజుల్లో కోతలు ప్రారంభం కానుండగా కొన్ని చోట్ల నెల రోజులు పట్టే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఉగాది తర్వాత ఏప్రిల్ రెండో వారంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. కాగా.. జిల్లావ్యాప్తంగా ధాన్యం దిగుబడి అంచనా, కేంద్రాల ఏర్పాటు, గన్నీ సంచులు, ప్యాడీ క్లీనర్, డ్రయ్యర్లు, టార్పాలిన్ కవర్లు ఎంత మేర అవసరమవుతాయనే అంచనాకు వచ్చి సిద్ధంగా ఉంచుకున్నారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఎలాంటి హడావిడి లేకుండా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు.

**జిల్లావ్యాప్తంగా 190 కేంద్రాలు**

జిల్లా వ్యాప్తంగా 12 మండలాల పరిధిలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 190 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఐకేపీ పరిధిలో 100, పీఏసీఎస్ పరిధిలో 90 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా గ్రామాల వారీగా ఏర్పాటు చేయాల్సిన కేంద్రాలపై గ్రామీణాభివృద్ధి, సహకార శాఖలు దృష్టి సారించాయి. కేంద్రాల నిర్వహణ బాధ్యతలను మహిళా స్వయం సహాయక సంఘాలు నిర్వహించనుండగా వారికి శిక్షణ ఇవ్వనున్నారు.

**2.10 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా**

జిల్లావ్యాప్తంగా ఈ యాసంగి సీజన్‌లో 2.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సెంటర్లకు వస్తుందని అధికారులు అంచనా వేసుకున్నారు. గత ఏడాది యాసంగి సీజన్‌లో 1.74 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు వస్తుందని అధికారులు భావించారు. కానీ.. గత ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కురిసిన అకాల వర్షాల కారణంగా జిల్లావ్యాప్తంగా దాదాపు 30 శాతం వరి పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. వరి పంట పొట్ట దశకు వచ్చిన, కొన్ని చోట్ల కోత దశకు వచ్చిన సమయంలోనే బలమైన ఈదురుగాలులు, వడగళ్ల ప్రభావంతో వడ్లన్నీ రాలిపోయాయి. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. ఆ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా కేవలం 1.43 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. కాగా.. ఈ ఏడాది అంతే మొత్తంగా సాగు చేయగా 2.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రకృతి సహకరిస్తే అధికారుల అంచనాకు తగ్గట్టుకు ధాన్యం దిగుబడి రానుంది. కాగా.. ఇందుకు సంబంధించి గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లను సమకూర్చుకోనున్నారు. జిల్లావ్యాప్తంగా 52.50 లక్షల గన్నీ బ్యాగులు అవసరం కాగా ప్రస్తుతం 30.30 లక్షల గన్నీలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా 3800 టార్పాలిన్లు అవసరం కాగా అందుకు రెట్టింపు సంఖ్యలో 6174 టార్పాలిన్లు అందుబాటులో ఉంచినట్లు అధికారులు చెబుతున్నారు. కాగా.. జిల్లాలో ఉగాది తర్వాత ఏప్రిల్ రెండో వారంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.

# ఖమ్మం జిల్లా కేంద్రంలో ఫెర్టిలిటీ సెంటర్ల దంధా

**-ఖమ్మంలో ఫెర్టిలిటీ సెంటర్ల లో హైదరాబాద్ బృందం తనిఖీ**

**-శ్రీ ఫెర్టిలిటీ సెంటర్, భారతి టెస్ట్యూబ్ బేబీ సెంటర్ సీజ్**

**-ఖమ్మంలో ప్రవీణ, జోయా, లావణ్య, మాతృ శ్రీ బిలీఫ్ పెర్టిలిటీ ఆస్పత్రులకు షోకాజ్ నోటీసులు జారీ**

**ఖమ్మం హెల్త్ మార్చి 19 ప్రజాజ్యోతి.** ఈరోజుల్లో యువతీ యువకులు ఫాస్ట్ ఫుడ్ జంక్ ఫుడ్ ఎక్కువగా తినటం మొబైల్స్ ఎక్కువ వాడకంతో ఉద్యోగాలలో వ్యాపారాలలో మానసిక వత్తుళ్ళు ఎక్కువగా ఉండటంతో సహజంగా సంతానం కలగటం లేదు.హార్మోన్లు లోపం గర్భం నిలివకపోవటం అభార్షన్ లతో ఇతర ఇబ్బందులతో ఎక్కువ మంది పెర్టిలిటి సెంటర్లను ఆశ్రయిస్తున్నారు.ఖమ్మంలో %ఖ౦× ×ఎఫ్% టెస్ట్ ట్యూబ్ బేబి వంటి అనుమతులు లేకుండానే వైద్యం చేస్తున్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంలోని పలుసంతాన సాఫల్య కేంద్రాలతో వివిధ ఆస్పత్రుల్లో హైదరాబాద్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్కు చెందిన బృందం సోమవారం తనిఖీలు నిర్వహించింది. ఈసందర్భంగా సరైన పత్రాలు, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెండు ఆస్పత్రులను సీజ్ చేశారు. ఈమేరకు శ్రీఫెర్టిలిటీ సెంటర్, భారతి టెస్ట్యూబ్ బేబీ సెంటర్ ను సీజ్ చేసిన అధికారులు సోమవారం రాత్రి వెల్లడించారు. అలాగే, సరైన అనుమ తులు లేకపోవడం, అర్హత కలిగిన వైద్యులను నియమించక పోవడం తదితర కారణాలతో ప్రవీణ, జోయా, లావణ్య, మాతృశ్రీ, బిలీఫ్ ఆస్పత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.కొంతమంది డాక్టర్లు విదేశీ ప్రైవేటు యూనివర్సిటీలలో చదివి అర కొర వైద్యంతో కొంతమంది వైద్యులు కూడా ఖమ్మం జిల్లా కేంద్రంలో పాగా వేశారు. గతంలో హైదరాబాద్ నగరంలో ఫేక్ సర్టిఫికెట్లతో చలామణి అవుతున్న వైద్యుల భరతం పట్టిన మీడియా ఘటన కూడా మన అందరికి తెలిసిందే. ప్రస్తుతం ఖమ్మం జిల్లా కేంద్రంలో ఫెర్టిలిటీ సెంటర్లపై వైద్య ఆరోగ్యశాఖ తమ కొరడా ఝులిపించి అనేక అమాయకుల ధన ప్రాణాలు కాపాడవచ్చు అయితే అనుమతుల్లేని ఫెర్టిలిటీ సెంటర్లకు చెక్ పెట్టేందుకు శ్రీకారం చుట్టిన వైద్యఆరోగ్య శాఖ బృందం ఖమ్మం జిల్లా కేంద్రంలో నూతనంగా వెలుస్తున్న అనుమతులు లేని సదురు వైద్యుడికి సర్టిఫికెట్ ఆవైద్యశాలలో పనిచేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది, ధ్రువపత్రాలు మరియు ఆసుపత్రికి ఉండాల్సిన నిబంధనలు తదితర అంశాలన్నింటిపై కూడా వైద్యఆరోగ్యశాఖ భరతం పట్టాలని ఖమ్మం జిల్లా ప్రజానికం విజ్ఞప్తి చేస్తుంది. అయితే కొంతమంది వైద్యులు డబ్బులు ఇచ్చి ప్రైవేట్ సంస్థలచే అవార్డులను కొనుగోలు చేసి తామే నెంబర్ వన్ అంటూ ప్రచారం కొనసాగిస్తూ.. సామాజిక మాధ్యమాల్లో కొన్ని పత్రికల్లో తామే నెంబర్ వన్ అంటూ సదరు కొంతమంది వైద్యులు బాహాటంగా చెప్పుకుంటున్నారని ప్రచారం.కొన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో అమాయక జనం నుంచి దోచుకుంటున్న అధిక ఫీజులు.. ఇతర అన్ని విభాగాల వారికి వచ్చే కమిషన్లు, ఆస్పత్రిలో అనుమతి అంశం, అందరి వైద్యుల సిబ్బంది సరైన ధ్రువపత్రాలు, ఆసుపత్రి ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, పాటించాల్సిన నిబంధనలు పాటించడంలో ఆసుపత్రుల యాజమాన్యాలు విఫలమయ్యాయని, వాటిని నివారించాల్సిన జిల్లా అధికారులు సైతం మామూళ్ళ మత్తులో సదురు ఆసుపత్రులకు సహకరిస్తూ, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇలాంటి వారిపై అధికారులు కఠినమైన చర్యలు తీసుకొని రోగులకు, ప్రజలకు న్యాయం చేకూర్చాలని, ఖమ్మం ప్రజానీకం సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిద్దాం



**తిరుమలాయపాలెం, మార్చి 19, ప్రజా జ్యోతి :** వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పప్పుల ప్రసాద్ పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో కామ్రేడ్ పద్మనాభుల పుల్లయ్య భవనంలో వీరతెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించినారు ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నిజాం రజాకార్లను తరిమి కొట్టిన ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలి అన్నారు తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది యువకిశోరాలు నేలకొరిగి నెత్తుటితో తడిసిన ఈ వీర తెలంగాణలో తన జీవితం మొత్తం ఎర్రజెండాకు ధారపోశారని ఆమె బాటలో పయనించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పప్పుల ప్రసాద్, మండల పార్టీ నాయకులు నిర్మలరావు, మేకల మల్లయ్య, పిట్టల పాపారావు, గోకనపల్లి సుమన్, చామకూరి చంద్రయ్య, పంజా సైదులు, సోమనబోయిన ఉపేందర్, పులిగుడ్డ రాములు, పిట్టల వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదు వేల కోట్లు నిధులు కేటాయించాలి

**-కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తోడేటి శ్రీనివాస్ గౌడ్**

**గార్ల,మార్చి19(ప్రజా జ్యోతి):** గత ప్రభుత్వ వైఖరిని పసిగట్టి తీవ్రంగా వ్యతి రేకించిన కులం గౌడ కులమని అందుకే గత అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో అన్ని గ్రామాల్లో అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంచుకున్నామని కానీ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గౌడ్స్ కి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా గత ప్రభుత్వంలాగే గౌడ కులస్తులకు అన్యాయం చేయాలని చూస్తున్నదని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదు వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని కల్లు గీత కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు తోడేటి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు మతాలకు పెద్దపీట వేస్తూ గౌడ కులస్తుల్ని చులకనగా చూడటం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిని తీవ్ర స్థాయిలో వ్యతిరేకించిన వారిలో గౌడ కులస్తులు ముందున్నారని

ఇప్పటికైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదు వేల కోట్లు నిధులు కేటాయించడంతోపాటు కార్పొరేషన్ చైర్మన్ ఏర్పాటు చేసి జిల్లాకు ఒక డైరెక్టర్ ఇవ్వాలని వారు కోరారు.